క్లుప్తంగా

బస్సుల ట్రిప్పులు పెంచాలని వినతి



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జయరాంరెడ్డి

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని అమ్డాపూర్ బస్సుల సంఖ్యను పెంచాలని కాశీంబౌలి ఉపసర్పంచ్ జయరాంరెడ్డితో పాటు కాశీంబౌలి, అమ్డాపూర్, నదీమ్‌నగర్, ముర్తుజాగూడ, కస్తూర్బా గాంధీ పాఠశాలల ఉపాధ్యాయులు కలిసి మెహిదీపట్నం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రారంభం సమయంతో పాటు ముగింపు సమయంలో బస్సులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న బస్సుల సంఖ్యతో పాటు సాయంత్రం 4 గంటలకు ట్రిప్‌ను పెంచాలని వారు కోరారు. డిపో మేనేజర్ ఈ విషయంలో సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న రాజేశ్ పటేల్, శ్రీధర్‌రెడ్డి

కొందుర్గు: కొందుర్గు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి వైస్ ఎంపీపీ రాజేశ్ పటేల్, శ్రీధర్‌రెడ్డిలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. యాదగిరి, బాలకృష్ణ, శ్రీకాంత్, శంకర్, ప్రశాంత్, గుంటి ప్రవీణ్, హరిశంకర్, చందు, శివకుమార్, స్వామి, వేణుగోపాల్, శివశంకర్, రమేశ్, అనిల్‌కుమార్, పెద్దబాయి శంకర్, పవన్, అశోక్ తదితరులు పార్టీలో చేరారు.

చేపల పెంపకం లాభదాయకం

పెద్దవేడు సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్



చేపపిల్లలను వదులుతున్న శ్రీనివాస్‌గౌడ్

షాబాద్: చేపల పెంపకం లాభదాయకంగా ఉంటుందని పెద్దవేడు సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు ఈదమ్మ చెరువులో గ్రామస్తులతో కలిసి ఆయన చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల పెంపకం మత్స్యకారులకు ఉపాధి నిస్తుందని, గ్రామ ప్రజలకు తాజా చేపలు లభిస్తాయన్నారు. రెండు సంవత్సరాలుగా వర్షాలు సమృద్ధిగా పడడంతో చెరువులు నిండుకుండలా మారాయన్నారు. దీంతో చేపలు బాగా వృద్ధి చెంది పెంపకం దారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభను విజయవంతం చేయండి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరేశ్

కేశంపేట: తుక్కుగూడ వద్ద కాంగ్రెస్ ఈ నెల 17న నిర్వహించబోయే విజయభేరి సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు వీరేశ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేశ్ మాట్లాడుతూ గ్రామాల్లో నుంచి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యాలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, రాములు, పెంటయ్య, అనసూయ, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంకు చెందిన కంచకట్ల రుక్కమ్మకు సీఎంఆర్ఎఫ్ నుంచి వైద్య ఖర్చులకు రూ. 60 వేలను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మంజూరు చేయించారు. బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ సమక్షంలో బాధితురాలికి చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.

మన ఊరు మన బడి | నత్తనడక

- మండలంలో 11 పాఠశాలల గుర్తింపు
- నేటికి పూర్తికాని పనులు
- పట్టించుకోని అధికారులు



కిచెన్‌షెడ్లు లేక బయటే భోజనం తయారు చేస్తున్న సిబ్బంది (ఫైల్)

కొత్తూరు: ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ బోధన ప్రవేశపెట్టడంతో పాటు మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కార్పొరేట్‌కు దీటుగా బలోపేతం చేసేందుకు మన 'ఊరు–మన బడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు, అధికారులు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ నెలకొన్న సమస్యలు, కల్పించాల్సిన వసతులు, సౌకర్యాలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా నేటికి ఆయా పాఠశాలల్లో పనులు పూర్తికాలేదు. అధికారులు మాత్రం పనులను పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లకు ఈ ఏడాది జూన్ వరకు పూర్తి చేయాలని సూత్రప్రాయంగా ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలో 'మనఊరు మనబడి' పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. కొత్తూరు మండలంలో మన ఊరు–మనబడిలో భాగంగా 11 పాఠశాలలను ఎంపిక చేశారు. తిమ్మాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో మాత్రమే పనులు ముగిశాయి. మిగిలిన పాఠశాలల్లో పనులు చేపడుతున్నారు.

పనులు పూర్తయితే అన్ని సౌకర్యాలు...

- మండలంలోని 11 పాఠశాలల్లో ఆయా సౌకర్యాలు, వసతులు అవసరమని అధికారులు గుర్తించారు.
- గుర్తించిన పాఠశాలల్లో అనుమతులు లభిస్తే 12 రకాల మౌలిక వసతులు కల్పించనున్నారు.
- అన్ని పాఠశాలల్లో నీటి సౌకర్యంతో కూడిన టాయిలెట్స్, విద్యుద్దీకరణ, నిరంతరాయంగా తాగునీటి సరఫరా ఉండనుంది.
- విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఫర్నిచర్, పాఠశాల భవనాలు, గదులకు పేయింటింగ్ వేయనున్నారు.
- ఆయా పాఠశాలల భవనాలు, గదులకు అవసరమైన మరమ్మతులు చేపట్టనున్నారు.
- గతంలో ఉన్న బ్లాక్‌బోర్డులు, చాక్‌పీసుల స్థానంలో గ్రీన్ బోర్డులను సమకూర్చనున్నారు.
- విద్యార్థులకు చదువుకునే సమయంలో ఇబ్బందులు రాకుండా పాఠశాలల చుట్టు ప్రహరీలు, కిచెన్‌షెడ్లను నిర్మించడానికి వీలుంది.
- శిథిలమైన గదుల స్థానంలో కొత్త భవనాలు, డిజిటల్ విద్యలాంటి సదుపాయాలు సమకూరనున్నాయి.

గుర్తించిన పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు...

మండలంలో 11 పాఠశాలలు ఎంపీపీఎస్ పెంజర్ల, తిమ్మాపూర్, ఇన్ముల్‌నర్వ, ఎస్‌బీపల్లి, సిద్ధాపూర్, కొత్తూరు(3), జెడ్పీహెచ్ఎస్ పెంజర్ల, ఇన్ముల్‌నర్వ పాఠశాలల్లో తక్షణమే మౌలిక సదుపాయాలు అవసరమని అధికారులు గుర్తించారు. గుర్తించిన పాఠశాలల్లో ప్రధానంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు అందుబాటులో లేవు. కొన్ని పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరికొన్ని పాఠశాలల్లో ప్రహరీ గోడల నిర్మాణాలు అవసరం. దాంతో పాటు పాఠశాల భవనాలకు పేయింటింగ్ లేక పాతగా కనిపిస్తుండంతో రంగులు వేయాలని గుర్తించారు. విద్యుత్, తాగునీటి సరఫరా, కిచెన్‌షెడ్లు, విద్యార్థులు చదువుకునేందుకు అవసరమయ్యే ఫర్నిచర్ కావాలని పరిశీలనలో తేలింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక పంపారు.



తిమ్మాపూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల

పనులను వేగంగా చేయిస్తాం



మన ఊరు–మనబడిలో భాగంగా ఆయా రకాల మరమ్మతుల కోసం మండలంలో 11 పాఠశాలలను గుర్తించారు. ఇప్పటి వరకు తిమ్మాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో మాత్రమే పనులు పూర్తయ్యాయి. మిగిలిన పాఠశాలల్లో నెమ్మదిగా జరుగుతున్నాయి. సత్వరమే పనులను వేగవంతంగా చేయిస్తాం.

– కృష్ణారెడ్డి, ఎంఈవో, కొత్తూరు

దైవ చింతన తప్పనిసరి

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు: ప్రతీ ఒక్కరు దైవ చింతన తప్పనిసరిగా అలవర్చుకోవాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో అనంతపద్మనాభస్వామి నూతన ఆలయకమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురితో కలిసి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనంతపద్మనాభస్వామి ఆలయ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. దైవ చింతన కలిగిన వారు సాటి వారికి ఎల్లప్పుడు సాయం చేస్తు అందరితో ప్రేమానురాగాలతో మెలుగుతారన్నారు. ఆలయాలకు వెళ్లి పూజలు చేస్తే భక్తితో పాటు ముక్తి చేకూరుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే నిధులతో రూ.35 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచ్ వసుంధరమ్మ, ఎంపీటీసీ లక్ష్మమ్మ, సత్యనారాయణ, భీమయ్య, ఇంద్రసేన, ఆలయ కమిటీ చైర్మన్ అనితారెడ్డి, సభ్యులు సుధాకర్ పాల్గొన్నారు.

షాబాద్‌లో...

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతీ ఒక్కరికి మానసిక ప్రశాంతత కలుగుతుందని నాగర్‌గూడ శ్రీకృష్ణ దేవాలయ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ శ్రీ కృష్ణ స్వామి దేవాలయంలో యజ్ఞం, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు.



ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన అనితారెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

పేదలకు వరం 'కల్యాణలక్ష్మి'

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు వరమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. బుధవారం షాబాద్ మండల పరిషత్తు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జడల లక్ష్మి రాజేందర్‌గౌడ్‌లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేదింటి ఆడపిల్లల వివాహాలకు సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చిన్నఅప్పలనాయుడు, ఎంపీడీఓ అనురాధ, రైతు సంఘం మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, మల్లికార్జున్‌గౌడ్, పెంటయ్య, జంగయ్య, మహేందర్‌రెడ్డి, ఆయూబ్, ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, జెడ్పీటీసీ

గురువులు.. సమాజ నిర్మాతలు

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



అవార్డులు పొందిన ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే

షాద్‌నగర్‌రూరల్: గురువులు సమాజ నిర్మాతలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును బంగారుబాటలు వేసే శక్తి ఉపాధ్యాయులకే ఉందని కొనియాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభాపాటవాలను వెలికి తీసి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని చెప్పారు. విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను బోధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఖాజా ఇద్రీస్ అహ్మద్, ఎంపీడీఓ వినయ్‌కుమార్, జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఎంఈఓ శంకర్ రాథోడ్, ఎంపీటీసీ రామకృష్ణ, కృష్ణయ్య, సురేశ్‌సింగ్, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, థావుర్య, వెంకటప్ప, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీ టీచర్ల సమ్మె



చేవెళ్లలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు

చేవెళ్ల: చేవెళ్లలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె కొనసాగుతుంది. వారు చేస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపి ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బుధవారం చేవెళ్ల మండలకేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఏఐటీయుసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, కోశాధికారి లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఉమా స్వప్న, కవిత, సరస్వతి, కల్పన, వరలక్ష్మి, చంద్రకళ, మగ్బుల్, తదితరులు మద్దుతు తెలిపారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లిదేవేందర్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో వినపతి పత్రం అందజేశారు.

కేశంపేటలో..

కేశంపేట: తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు సమ్మె కొనసాగిస్తున్నారు. తమకు పీఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేశ్, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డిలు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, ఈశ్వరీభాయి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుండపోత వర్షం

- రోడ్లన్నీ జలమయం
- ఇబ్బందుల్లో వాహనదారులు

మొయినాబాద్‌రూరల్: గ్రామాల్లో ఉదయం నుంచి మబ్బులతో కూడిన మేఘాలు కమ్ముకుంది. సాయంత్రం 4గంటల సమయంలో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. ఉదయం ఎండ ఆ తరువాత మధ్యాహ్నం 12 గంటల నుంచి నల్లమబ్బులతో మేఘాలు కమ్ముకున్నాయి. చీకటితో మబ్బులు ఏర్పడి బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో దాదాపు గంటన్నర సేపు భారీ వర్షం కురిసింది.

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: మొయినాబాద్‌లో కుండపోత వర్షం కురిసింది. హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి జలమయమైంది. వరద నీరు రోడ్డుపైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మొయినాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రహదారిపై వర్షం నీరు భారీగా చేరడంతో జేసీబీతో తొలగించారు. కనకమామిడి గేటు సమీపంలో వరదనీరు రహదారిపైకి భారీగా చేరడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. హిమాయత్‌నగర్ చౌరస్తా, అజీజ్‌నగర్ చౌరస్తా, గండిపేట చౌరస్తా సమీపంలోనూ రహదారిపై వరదచేరింది. సురంగల్, శ్రీరాంనగర్, వెంకటాపూర్, పెద్ద మంగళారం గ్రామాల్లోనూ భారీగా వర్షం పడింది.



మొయినాబాద్‌రూరల్: హిమాయత్‌నగర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై చేరిన వరద

వైభవంగా శ్రీకృష్ణ భగవానుడి ఊరేగింపు



ఊరేగింపులో పాల్గొన్న తాండ్ర విశాల

షాద్‌నగర్: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం షాద్‌నగర్ పట్టణంలో శ్రీ కృష్ణ భగవానుడిని ఘనంగా ఊరేగించారు. పట్టణంలోని క్రిస్టియన్ కాలనీ నుంచి గంజ్, రాంమందిర్, మెయిన్ రోడ్డు, హైదరాబాద్ రోడ్డు మీదుగా నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ తాండ్ర విశాల, సద్గుణ, నాగ్యా నాయక్, సంధ్య, అఖిల, స్వాతి, నిషాంత్, కుల్దీప్‌రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై ఆందోళన

ఇబ్రహీంపట్నం: మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి వివిధ శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి అధ్యక్షతన బుధవారం ఇబ్రహీంపట్నం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖల అధికారులు కౌన్సిల్ సమావేశానికి రాకుంటే వార్డుల్లోని సమస్యలు ఎలా పరిష్కరమవుతాయని ప్రశ్నించారు. గతంలో జరిగిన సమావేశంలో విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చామని, ఇప్పటి వరకు ఆ సమస్యలు పరిష్కరం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్, రెవెన్యూ, ఆరోగ్య తదితర ప్రభుత్వ ప్రధాన శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరుకావడంపై ముక్తకంఠంతో సభ్యులు నిరసనను వ్యక్తం చేశారు. అధికారులు తప్పనిసరిగా హాజరయేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ యాదగిరి, కమిషనర్ రవీంద్రసాగర్‌లు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో రైతులకు మేలు



భూసార యాజమాన్యంపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు

చేవెళ్ల: భూసార పరీక్షలు చేయించుకోవడంతో పంట దిగుబడిపై అంచనా ఉండడమే కాకుండా రైతులకు మేలు కలుగుతుందని రాజేంద్రనగర్ భూసారపరీక్ష కేంద్రం సాయిల్ సర్వే అసిస్టెంట్ అధికారి సురేశ్‌కుమార్ అన్నారు. చేవెళ్ల మండలంలోని పలుగుట్ట గ్రామంలో బుధవారం భూసార, భూసార యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్‌లోని సాయిల్ అండ్ ల్యాండ్ యూస్ సర్వే ఆఫ్ ఇండియా కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు డి. రాజా, ఎ. పార్థిభన్, ఏఎల్ సిండే, త్రిపాఠి, కుమావత్‌లతో హాజరయ్యారు. రైతులకు భూసారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు రైతులకు భూసార పరీక్షలు ఎలా చేసుకోవాలని వాటి వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. రైతులతో భూసార యాజమాన్య గురించి చర్చించి మట్టి నమూనాలు ఎలా తీసుకోవాలనే డెమోలను వివరించారు. ప్రతీ రైతు తప్పని సరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భూమిలోని రకాలను బట్టి భూసారం గురించి రైతులకు ముందుగానే తెలిస్తే వారికి ఏఏపంటలకు ఏఏ మందులు వేసుకోవాలి, ఎంతెంత మోతాదులో మందులు వేస్తే మంచిదనే విషయాలు ముందుగానే తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, ఉప సర్పంచ్ యామ్మరాములు, మండల వ్యవసాయాధికారి తులసీ, విస్తారణ అధికారులు స్వాతిప్రియ, వరుణ్, రమేశ్, బాలక్రిష్ణ, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల పక్షాన నిరంతర పోరాటం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: నిరుద్యోగుల పక్షాన బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చేపట్టిన ఉపవాస దీక్షకు షాద్‌నగర్ నుంచి పెద్ద ఎత్తున నేతలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనకు విద్యార్థులు, యువకులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతో మంది యువకులు అమరులయ్యారన్నారు. అమరుల త్యాగాలు, ఆత్మ బలిదానాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో నిరుద్యోగుల బతుకులు ఆగమ్యగోచరంగా తయారైందన్నారు. నిరుద్యోగులకు బీజేపీ అండగా ఉంటుందని, వారి పక్షాన బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తుందన్నారు. మిథున్‌రెడ్డి, కమ్మరి భూపాలాచారి, ఎంకనోళ్ల వెంకటేశ్, శ్రీశైలం, బోయ కుర్మయ్య, నర్సింహ్మ, నాగరాజు చారి, బోయ శంకర్, నరేందర్‌రెడ్డి, అశోక్, నరేశ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో కిషన్‌రెడ్డితో షాద్‌నగర్ నేతలు

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార సురేశ్



కేశంపేట: దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కొందుర్గు: దీక్ష చేస్తున్న నేతలు

కేశంపేట: కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార సురేశ్ అన్నారు. మండల కేంద్రంలో మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యార సురేశ్ మాట్లాడుతూ మాదిగల ఓట్లతో అధికారంలోకొచ్చిన బీజేపీ అధికారం చేపట్టిన వెంటనే ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను, రమేశ్, కిష్టయ్య, అర్జునయ్య, మల్లయ్య, కేశవులు, జంగయ్య, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండలకేంద్రంలో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జి అశోక్ మాట్లాడుతూ గతంలో బీజేపీ ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రస్తుత సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్, చందు, వినోద్, రాఘవేందర్, కిష్టయ్య, నరేశ్, రాంచంద్రయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిన్నోళ్ల అనంతయ్య మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ట్టాలని ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిద్దు, రాంచంద్రయ్య, చంద్రయ్య, నరేందర్, రవి, పెద్ద చంద్రయ్య, భీమయ్య, అనంతయ్య, నర్సింలు, సత్యారాజ్, రాంచంద్రయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.